# విస్మృతి అనంతరం

## భారతీయ సాహిత్య విమర్శ: సంప్రదాయం, పరివర్తన


గణేశ్ ఎన్. దేవి

తెలుగు సేత

కాత్యాయని



ఎమెస్కో

# విషయ సూచిక


కృతజ్ఞతలు 13

పరిచయం 14

**సంప్రదాయం - విస్మృతి** 21

సాహిత్య విమర్శలో సంక్షోభం 26
సంప్రదాయం 33
ఆధునిక భారతీయ మేధావులు–పాశ్చాత్య చింతన 38
ఆధునిక భారతదేశం–సంస్కృత సంప్రదాయం 46
వలసవాద ప్రభావం 52
భాషా సాహిత్యాలు–ఆధునిక వైఖరి 61
సాంస్కృతిక విస్మృతి 71

**నిరంతర పరివర్తన** 80

సాంస్కృతిక పురాతత్త్వశాస్త్రం 80
నిరంతర పరివర్తన 86
మార్గ–దేశి 106
భక్తివాదం–ప్రవచనం 111
వలసీకరణ నిర్మాణం: నగరమూ, సైనిక శిబిరమూ 124
న్యాయవ్యవస్థలో ద్వంద్వ విధానం 132

**విస్మృతి అనంతరం** 134

త్రైపాక్షిక సంబంధం 134

దేశీయవాదం 156

**ఉపసంహారం** 163

విమర్శ కర్తవ్యం 163

అధోజ్ఞాపికలు 169

# సంప్రదాయం - విస్మృతి

ప్రాచీన భారతదేశంలో మూడవ శతాబ్ది నుండి పదవ శతాబ్ది మధ్యకాలంలో అభివృద్ధి చెందిన అనేక సాంస్కృతిక రూపాలు ప్రస్తుత సహస్రాబ్ది ప్రారంభంలో కీలకమైన మార్పులకు లోనయ్యాయి. వీటిలో అతిప్రధానమైన పరిణామం - భారత ఉపఖండమంతటా కొత్త భాషలు ఏర్పడడం. ఈ కొత్త ప్రాంతీయభాషలన్నీ సంస్కృత భాషా, దాని నుండి రూపొందిన 'సంస్కృతి', చలాయించే సాంస్కృతిక ఆధిపత్యంపై నిరసనగా, ప్రాంతీయమూ, సంప్రదాయ విరుద్ధమూనైన ఆకాంక్షలను వ్యక్తీకరించాయి. దక్షిణ భారతదేశంలో కూడా ఇటువంటి ఉద్యమమే ప్రారంభమై రెండువేల సంవత్సరాల నిరంతర చరిత్ర అనంతరం తమిళం నుండి తెలుగు (పదకొండవ శతాబ్ది) అవతరించింది. మొట్టమొదటగా తమిళం నుండి విడివడిన స్వతంత్రమైన మాండలికం, కన్నడం (ఐదవ శతాబ్ది). తొమ్మిది వందల సంవత్సరాల తర్వాత తమిళమూ, కన్నడమూ కలిసి మలయాళాన్ని (పదునాల్గవ శతాబ్ది) సృష్టించాయి. ఉత్తరాది ప్రాంతాల్లో అపభ్రంశాలుగా పిలువబడిన ప్రాంతీయ మాండలికాలు తమను తాము స్వతంత్ర భాషలుగా ప్రకటించుకున్నాయి. ఇదేవిధంగా, తూర్పు ప్రాంతంలోని మధ్య ఇండో-ఆర్యన్ మాండలికం బాంగ్లా, ఒరియాలుగా (పదవ శతాబ్ది) చీలిపోయింది. ఆ తర్వాత బాంగ్లా నుండి అస్సామియా (పదమూడవ శతాబ్ది) భాష ఏర్పడింది. వాయవ్య ప్రాంతాల మాండలికం నుండి కాశ్మీరీ (పదమూడవ శతాబ్ది), సింధీ (పదిహేనవ శతాబ్ది), పంజాబీ (పదిహేనవ శతాబ్ది) లు ఏర్పడ్డాయి. పశ్చిమ ప్రాంతంలోని మధ్య ఇండో-ఆర్యన్ అపభ్రంశం నుండి హిందీ (పందొమ్మిదవ శతాబ్ది ప్రారంభం దాకా అనేక మాండలిక రూపాల్లో ఉన్నది), గుజరాతీ (పదకొండవ శతాబ్ది), మరాఠీ (పదకొండవ శతాబ్ది) లుగా విడివడింది. పద్నాలుగవ శతాబ్దంలో హిందీ భాషాకుటుంబం నుండి అనేక స్వతంత్ర మాండలికాలు అభివృద్ధి చెందాయి. భారతదేశంలో పదమూడవ శతాబ్ది నుండి పందొమ్మిదవ శతాబ్ది దాకా వాడుకలో ఉండిన పర్షియన్, పదకొండు-పందొమ్మిది శతాబ్దాల్లోని అరబిక్ వంటి ఇస్లామిక్ భాషలతో హిందీ భాషాకుటుంబానికి ఏర్పడిన సంబంధాల ఫలితంగా - సైనిక శిబిరాల భాషగా పుట్టిన ఉర్దూ* (పదమూడవ శతాబ్ది), ఆ తర్వాతి కాలంలో గొప్పసాహిత్య భాషగా విస్తరించింది.

---

* దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా గుల్బర్గా ప్రాంతంలోని అరబ్బీసైనికుల సైనిక శిబిరాల్లో అభివృద్ధి చెందిన భాష, ఉర్దూ.

ఈ ప్రాంతీయ భాషల్లో కొన్నిటికి మూలాలను వెదకాలంటే ప్రాచీన శతాబ్దాల్లోకి చూడాల్సి ఉంటుంది. ఉదాహరణకు గుజరాతీ, మరాఠీల ప్రాథమిక రూపాలను ఎనిమిదవ శతాబ్దినాటి నుండే చెదురుమదురుగా లభిస్తున్న శాసనాల్లోనూ, పద్యాల్లోనూ చూడవచ్చు.[1] ఆ భాషలకు ప్రత్యేకమైన గుర్తింపు ఏర్పడిన ఒకటిరెండు శతాబ్దాల తర్వాతగానీ వాటిలో చెప్పుకోదగిన సాహిత్య సంప్రదాయాలు ఏర్పడలేదు. మొత్తంమీద పదిహేనవ శతాబ్ది అంతానికి అన్ని ప్రాంతీయభాషలూ, సాహిత్య భాషలుగా రూపొందాయి. ఈ సాహిత్య భాషలన్నీ కూడా దేశంలో సుదీర్ఘకాలంపాటు కొనసాగిన పరాయి పాలనకు సంబంధించిన రెండు దశల్లోనూ నిలదొక్కుకున్నాయి; అంతేకాదు, వీటిలోని చాలాభాషలు అనేక గొప్ప సాహిత్య రచనలనూ, ప్రసిద్ధులైన రచయితలనూ కూడా ఉత్పత్తి చేసుకున్నాయి. వివిధ ప్రాంతీయభాషల్లో పరిణతమైన సాహిత్య సంప్రదాయాలు ఏర్పడి, కొనసాగిన దశను భారతీయ సాంస్కృతిక చరిత్రలోని మహోజ్జ్వల పరిణామంగా గుర్తించాలి.

మరాఠీలో వెలువడిన మొట్టమొదటి గద్యరచన, మ్హాయిభటుడు రాసిన 'లీలాచరిత్ర' (1278లో పూర్తయింది). లభిస్తున్న మొదటి పద్యకావ్యం ముకుంద రాజా రచించిన 'వివేక సింధు' (కచ్చితమైన కాలనిర్ణయం జరగలేదు)[2]; జ్ఞానదేవుడు రాసిన 'జ్ఞానేశ్వరి' (1290లో పూర్తయింది) ని మరాఠీలో మొదటి మహాకావ్యంగా విమర్శకులు గుర్తిస్తున్నారు. పన్నెండవ శతాబ్ది మధ్య కాలానికి చెందిన సాధు - కవి, వ్యాకరణవేత్త అయిన హేమచంద్రుడు గుజరాతీ సాహిత్య సంప్రదాయానికి ఆద్యుడు. ఈ సాహిత్య సంప్రదాయాలన్నీ ప్రారంభమయ్యే నాటికే సంస్కృతంలో గొప్ప పాండిత్యంతో కూడిన మేధాప్రక్రియగా సాహిత్యవిమర్శ అభివృద్ధి చెందడంతో బాటుగా తమిళంలో కూడా కొంతవరకూ ఏర్పడింది. క్రీ.పూ. ఐదవ శతాబ్దికి చెందిన వ్యాసుడితో ప్రారంభమై క్రీ.శ. పదకొండవ శతాబ్దికి చెందిన భోజుడి దాకా - దాదాపు పదహారు శతాబ్దాలుగా సాగిన సుసంపన్నమైన సాహిత్య చరిత్ర సంస్కృతంలో ఉన్నది. అత్యంత పాండితీ ప్రతిభగల సాహిత్య వివేచనగా సంస్కృత సాహిత్య విమర్శ అభివృద్ధి చెందడానికి ఆ భాషలోని గొప్ప సృజనాత్మక సంప్రదాయం దోహదం చేసింది.

సంస్కృత వ్యాకరణవేత్తలూ, పండితులూ, రచయితలూ చేసిన అద్భుతమైన కృషిని భాష, భాషావిజ్ఞాన శాస్త్రం (పాణిని - క్రీ.పూ. నాలుగవ శతాబ్దం; వరరుచి - క్రీ.శ ఒకటవ శతాబ్దం; పతంజలి- ఏడవ శతాబ్దం), ఛందస్సు, శైలి, పదప్రయోగం (దండి - ఏడవ శతాబ్దం; భోజుడు - పదకొండవ శతాబ్దం), నాటకం, నృత్యం, రంగస్థలం (భరతుడు - నాలుగవ శతాబ్ది), రూపకం, ప్రతీక, పదసంయోజన (ఆనంద వర్ధనుడు - ఎనిమిదవ శతాబ్దం; అభినవగుప్తుడు - పదకొండవ శతాబ్దం), ప్రక్రియ, శైలి (భామహుడు -